# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 203e | వరంగల్ | శనివారం, 02 మే 2026 | పేజీలు : 02





# కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ, పాలకుర్తి వాణి :** కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలో మేడే వేడుకలు 2026ను ఘనంగా నిర్వహించారు. కలెక్టర్.. ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన గావించి ఆరంభించారు. ఏఎల్ఓ కుమారస్వామి, బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహ రావు, ఏబీసీడీఓ రవీందర్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



## పన్నుల వసూళ్ల లక్ష్యాల సాధనకు

## కట్టుదిట్టమైన చర్యలు

పట్టణ అభివృద్ధి, పరిశుభ్రత, ప్రజా సేవలో రాజీ ఉండదని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ ఫలితాలు సాధించాలని, ప్రజల సహకారంతో స్వచ్ఛమైన, అభివృద్ధి చెందిన పట్టణాన్ని నిర్మించడమే లక్ష్యం అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఘనపూర్ (స్టేషన్) మున్సిపల్ చైర్పర్సన్ తాటికొండ వినయ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ లో చైర్పర్సన్ తాటికొండ వినయ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ మున్సిపల్ కార్యాలయంలోని ప్రతి విభాగాలకు సంబంధించిన అంశాలపై మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పారిశుద్ధ్యం, జనన, మరణాలు, వివిధ అభివృద్ధి పనులు, బిల్డింగ్ అనుమతులు, ఆస్తి, వాణిజ్య పన్నులు, పెండింగ్ లో గల ఎల్ఆర్ఎస్, తదితర వివరాలకు సంబంధించిన పూర్తి వివరాలను ఆయా విభాగాల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు.




WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





## 5 తేదీ లోపు కొనుగోలు చేయకపోతే ధర్నా

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** రైతులు పండించిన మక్కలు, వడ్లు ఐదో తేదీ లోపు కొనుగోలు చేయకపోతే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పాలకుర్తి లో ధర్నా నిర్వహిస్తామని మాజీ జెడ్పిటిసి, పుస్కూరి శ్రీనివాసరావు, సొసైటీ మాజీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి తెలిపారు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అరిగోస పెడుతుందని అన్నారు. రైతులు పండించిన మక్కలు వడ్లు రోడ్లమీదనే నిల్వలు ఉన్నాయని, సకాలంలో కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.వడ్లు కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించక పోతే మే 5వ తేదీన పాలకుర్తి పట్టణంలో నియోజకవర్గ స్థాయి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ కారు పోతుల వేణు గౌడ్, సర్పంచ్ లు కమ్మగాని విజయ నాగన్న గౌడ్, బానోత్ మహేందర్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కడుదుల కర్ణాకర్ రెడ్డి, కటారి పాపారావు, లకావత్ సురేష్ నాయక్, వెంకట్ నాయక్, బీరెల్లి రవి వర్మ, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



## 7 వ తేదీన స్టేషన్ ఘన్‌పూర్‌లో
# ఉప ముఖ్యమంత్రి పర్యటన

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** హన్మకొండలోని ఎన్పిడిసిఎల్ ప్రధాన కార్యాలయంలో సీఎండీ వరుణ్ రెడ్డి, విద్యుత్, ట్రాన్స్ కో, ఇంజినీరింగ్ శాఖ అధికారులతో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నెల 7వ తేదీన ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో పలు విద్యుత్ సబ్ స్టేషన్ల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన చర్యలపై విద్యుత్ శాఖ అధికారులతో చర్చించారు. ఉప ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. పర్యటన భాగంగా జఫర్ గడ్ లో 5వేల మందితో భహిరంగ సభకు ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# మతోన్మాదం యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** దేశంలో ప్రపంచంలో యుద్ధోన్మాదం మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని సిపిఎంఎల్ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య అన్నారు.గురువారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కొనుకటి కళింగరాజు జండా ఆవిష్కరణ చేయగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సాంబయ్య మాట్లాడుతూ దేశంలో పెరిగిపోతున్న మతోన్మాదం మూక దాడులు కులము మతము అంతరాలను సృష్టిస్తూ ప్రజల మధ్య విభేదాలు రెచ్చగొడుతున్నారని తద్వారా ప్రజలు కార్మికులంతా ఒకటవుతామనే భావనను పాలకులే కావాలని విచ్చినం చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు జీడి సోమయ్య. తాళ్లపల్లి మల్లయ్య. తూర్పాటి సారయ్య. మహంకాళి శ్రీనివాస్. గాయాల బాబు. గ్యార రాజు.పెద్ది రాహుల్.ఉప్పలయ్య. సోమయ్య.తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో
## ముందుకు సాగాలి

**పాలకుర్తి వాణి, జనగామ :** విద్యార్థులు ప్రణాళికా బద్దంగా చదువుతూ, ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని ముందుకు సాగాలని 13వ వార్డు కౌన్సిలర్ సువార్త అన్నారు. SSC ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల అభినందన సమావేశం పీఎంశ్రీ ZPHS ధర్మకంచలో ప్రదానోపాధ్యాయులు కనకయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సువార్త మాట్లాడుతూ టెన్త్ ఫలితాలలో 557 మార్కులు సాధించిన సంయుక్తతో పాటు 500 పైగా ఆరుగురు విద్యార్థులు సాధించడం గొప్ప విషయమని, ఇప్పుడే అసలైన పరీక్ష మొదలౌతుందని, ప్రణాళిక ప్రకారం చదువుతూ, చదువును నిర్లక్ష్యం చేయకుండా ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. పాఠశాల హెచ్ఎం కనకయ్య మాట్లాడుతూ ఈ ఫలితాలు మరింత భాధ్యతను పెంచుతాయని, ప్రతి SSC విద్యార్థి పాఠశాలకు ప్రచార కర్తలుగా వ్యవహరించి పాఠశాల నమోదును పెంచాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు మంచి మార్కులు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను పాఠశాల తరపున సన్మానించారు.



# ప్రజలకు నమ్మకాన్ని కలిగించాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**హనుమకొండ, పాలకుర్తి వాణి :** పోలీసుల వద్దకు వెళ్ళితే న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నూతనం ఇన్స్ స్పెక్టర్ల నుండి ఏసీపీలుగా పదోన్నతి పొందిన గొర్ల సీతారెడ్డి, బోలగాని శ్రీనివాస్ గౌడ్, సార్ల రాజు లు శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సీపీ క్యాంపు కార్యాలయంలో కలిశారు. సిపి మాట్లాడుతూ.. పదోన్నతులతో పాటు బాధ్యతలు పెరుగుతాయని, నిరంతరం క్రింది స్థాయి అధికారుల పని తీరును పర్యవేక్షణ చేయడంతో వారి దిశా నిర్దేశం చేయాలని, పోలీస్ శాఖ గౌరవం మర్యాదలు పెంపొందించే విధంగా వెదురు నిర్వర్తించాలని అధికారులకు సూచించారు.



# 6 వ తేదీన వరంగల్లో రైతు సదస్సు

**పాలకుర్తి వాణి, వరంగల్ :** ఈనెల 6వ తేదీన వరంగల్లో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహిస్తున్నట్టు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. హైదరాబాదులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ నేతృత్వంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో ఇటీవల నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ పేరిట చేసిన మోసాన్ని గుర్తుచేస్తూ మే 6న వరంగల్‌లో సభ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, పార్టీ శ్రేణులతో కలిసి సభ ప్రాంగణాన్ని పరిశీలించారు.

# పదిలో పాలకుర్తి మండల స్థాయి టాపర్లకు ఘనంగా సన్మానం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పదవ తరగతి ఫలితాల్లో మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పాలకుర్తి ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్థానిక పాఠశాలలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పోరుగంటి నరసయ్య ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి,అమ్మా ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బండి లక్ష్మి, ఎస్.ఎస్.సి పరీక్షల ఇన్చార్జ్ ఓరుగంటి రమేష్, ఉపాధ్యాయులు అశోక్ కుమార్, బలరామ్, రవి, రామకృష్ణ, సోమ్మళ్ళు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341